www.jananinadam.com RNI NO.TELTEL /12314

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం Follow :

Simultaneously published from Asifabad & Hyderabad. ఎడిటర్ జాధవ్ రోహిదాస్ | సంపుటి : 1 సంచిక:205 | సోమ వారం 23-12- 2024 | పేజీలు: 5 వెల:రూ.3.00



విలేకర్లు కావలెను

జననినాదం

ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక

సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్ 9550100197 9490111460

# ట్రాన్స్‌జెండర్స్ పెట్రోల్ బంక్

**దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పన**
**వినూత్న ఆలోచనతో వారి జీవితాల్లో వెలుగు**
**రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు**
**24 మందికి ఉపాధి, 24 గంటలు సేవలు**
**రోజుకు రూ.లక్ష విలువైన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు**
**తోడ్పాటు అందించాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

జననినాదం,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి 22: దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార యంత్రాంగం. 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు నిరంతరాయంగా నాణ్యమైన సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నది. తక్కువ వ్యవధిలోనే వినియోగదారుల మెప్పు పొందుతూ దిగ్విజయంగా కొనసాగుతోంది. ఆర్థిక పునరావాసం కింద దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ బంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో రూ.2.50 కోట్ల విలువైన భూమి రాజన్న సిరిసిల్ల అధికార యంత్రాంగం కేటాయించింది. రూ.2.50 కోట్లతో ఐ.ఓ.సీ.ఎల్ యాజమాన్యం మంజూరు చేసి బంక్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ నేతఅత్వంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్నది.

### సిరిసిల్ల రెండో బైపాస్ రోడ్‌లో

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ నుంచి రగుడు వరకు ఉన్న రెండో బైపాస్ రోడ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో ఐ.ఓ.సీ.ఎల్ ఆధ్వర్యంలో బంకును ఏర్పాటు చేశారు. ఈ నెల 7వ తేదీన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కలిసి ప్రారంభించారు.



### 24 మందికి ఉపాధి

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 24 మంది దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు పెట్రోల్ బంక్‌లో ఉపాధి కల్పించేందుకు అధికారులు ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు. ప్రతి రోజూ 24 గంటలు సేవలు అందిస్తున్నారు. మూడు షిఫ్ట్‌లలో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు.

### రోజుకు రూ.లక్ష అమ్మకాలు

రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బంక్‌లో వినియోగదారులకు సేవలు అందుతున్నాయి. నాణ్యత, కొలతల్లో మంచి గుర్తింపు సాధించి ముందుకు సాగుతుంది. స్వల్ప వ్యవధిలోనే ప్రతి రోజు దాదాపు రూ.లక్ష విలువైన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేస్తున్నారంటే ఈ బంక్‌కు వినియోగదారుల నుంచి ఎలాంటి స్పందన ఉందో తెలుస్తుంది.


**ఆర్థికంగా భరోసా: ఆకుల సంధ్య, పెద్దూర్**

పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి మాకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చాలా గొప్పది. మాకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కల్పించారు.



**మాకు మంచి అవకాశం: వెల్దిగణేశ్,సిరిసిల్ల**

నేను డిగ్రీ పూర్తి చేశాను. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని తెలిసి ఇక్కడ దరఖాస్తు చేసుకున్న, నాకు ఇక్కడ ఉద్యోగం ఇచ్చారు.



**ప్రభుత్వానికి కృతజ్ఞతలు: వేముల శ్రీనివాస్,**

తడగొండ, బోయినపల్లి మా లాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం గొప్ప విషయం. మాకు బంక్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.



**తోడ్పాటు అందించాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశాం. దేశంలోనే ఇది మొదటిది. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పిస్తున్నాం. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి. అందరూ పెట్రోల్ బంక్ సేవలు వినియోగించుకుని దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు తోడ్పాటు అందించాలి.



## అనిల్ అన్న యువ సైన్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ జట్టుకు టీ షర్ట్ ల పంపిణీ

**జననినాదం,ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి 22:** ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా క్రీడాకారులను వెలికి తీసేందుకు గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ 2024 పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుంది. అందులో భాగంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వివిధ మండలాల నుండి మహిళా విద్యార్థుల కబడ్డీ పోటీల్లో పాల్గన్నారు. కబడ్డీ పోటీలలో గెలుపొంది జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలను కబడ్డీ జట్టును ప్రోత్సహించేందుకు ఆదివారం అనిల్ అన్న యువ సైన్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్ట్ లను యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుండా శ్యామ్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు జీవితంలో ఉత్తమ క్రమశిక్షణకు ఆటలు ప్రధానమని, గ్రామస్థాయి నుండి ఒలంపిక్స్ స్థాయి వరకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఆటలో గెలుపు ఓటములు సహజనని, ఓటమి చెందమని కృంగిపోవడం కంటే ఓటమి గల కారణాలను పునరావృతం కాకుండా మరింత రాటుదేలన్నారు. విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో గెలుపొంది జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.




## సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**సీఆర్టీల సమ్మె శిభిరాన్ని సందర్శించి**
**భరోసా ఇచ్చిన ఆత్రం సుగుణక్క**

**జననినాదం,ఉట్నూర్ 22:** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీ ల సమస్యల పరిష్కారం కోసం కఅషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.సమస్యలపరిష్కారం కోసం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నసీఆర్టీలకు భరోసా కల్పించటానికి ఆదివారం సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ సీఆర్టీలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉద్యోగాలు కల్పించిందని, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా పాలన కొనసాగుతుందని, సీఆర్టీల సమస్యలు పరిష్కారమయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకు వెళ్తాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని, త్వరలోనే సీఆర్టీల సమస్యలు తీరుతాయని తెలిపారు.



ప్రజా ప్రభుత్వంలో ఎవరికి అన్యాయం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గన్నారు.

## ఆదిలాబాద్ లో విశ్వశాంతి మహాయాగం

జననినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి22: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో విశ్వశాంతి మహాయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆదివారం ప్రారంభమైన యాగంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ దంపతులు పాల్గన్నారు. శ్రీ కఅష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ నేతఅత్వంలో జరుగుతున్న విశ్వశాంతి మహాయగ మహోత్సవంలో భాగంగా చతుర్వేద పూర్వక మహా గణపతి, తొలిరోజు వివిధ పూజాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టగా ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆయన సతీమణి ఉమ పూజల్లో పాల్గన్నారు. వారికి వేద పండితులు ఆశీర్వ చేశారు. విశ్వశాంతి మహా యాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జిల్లా ప్రజల అదఅష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు.



## ఆటో డ్రైవర్లే కూలీలై



**జననినాదం,తిర్యాణి 22:** తిర్యాణి మండలంలోని గంభీరావుపేట గ్రామపంచాయతీకి వెళ్లే దారి పూర్తిగా బండలు తేలి, వచ్చిపోయే వారితో పాటు ద్వి చక్ర వాహనాలకు, ఆటోలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుండడంతో గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్లే కూలీలుగా మారి రోడ్డు పైన ఉన్న బండలను తీసేసి రోడ్డును మరమ్మత్తులు నిర్వహించారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న తమ గ్రామ పంచాయతీని పట్టించుకునే నాధుడే కరువయ్యాడంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దుగ్గపూర్ చింత నుండి గంభీరావుపేట గ్రామపంచాయతీ కార్యాలయం వరకు రోడ్డు నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గన్నారు.

## బెల్లంపల్లిలో పేదలకు దుప్పట్ల పంపిణీ



జననినాదం,బెల్లంపల్లి 22:మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో మాజీ కేంద్ర మంత్రి కాకా 10వ వర్ధంతిని అట్టహాసంగా నిర్వహించారు. బెల్లంపల్లి ఏఎంసీ చౌరస్తాలో కాక విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, టీపీసీసీ సభ్యులు సీహెచ్.శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మల్లారపు చిన్నరాజం, తదితరులు పాల్గన్నారు.